

08

# ఖమ్మం అభివృద్ధి నా బాధ్యత

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం నగర అభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక సదుపాయాల పునరుద్ధరణ నా ప్రత్యక్ష బాధ్యత అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఖమ్మం నగరంలోని 46వ డివిజన్ లో సీసీ రోడ్డు సైడ్ డ్రైన్‌కు శంకుస్థాపన చేశారు.

W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

8-10-2025

భద్రాద్రి కొత్తగూడెం




# జరిగేనా? ఆగేనా?

## లోకల్ వార్ పై ఉత్కంఠ

## నేడు వెలువడనున్న తీర్పు

భద్రాద్రి జిల్లాలో 22 జెడ్పీటీసీలు, 233 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు స్థానిక అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. పూర్తి ఏజెన్సీ జిల్లా అయినందున అత్యధిక స్థానాలు ఎస్టీలకు కేటాయించారు. అయితే జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాన్ని మాత్రం జనరల్ అభ్యర్థులకు రిజర్వ్ అయింది. జిల్లా ఆవిర్భావం తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో మాత్రం ఈ స్థానం ఎస్టీలకు రిజర్వ్ అయిన విషయం తెలిసిందే.

భద్రాద్రి బ్యూరో, మహా

"గ్రామాలలో పరిపాలన కొనసాగేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైంది. అధికారులు కూడా ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అంతేకాకుండా రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తయింది. అయితే బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ సరిగ్గా లేదని కొందరు రాష్ట్ర హైకోర్టు, సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయంలో సుప్రీం కోర్టు బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌ను తిరస్కరించింది. హైకోర్టులో చూసుకోవాలని తేల్చి చెప్పింది. బుధవారం హైకోర్టులో రిజర్వేషన్ల ప్రక్రియపై విచారణ జరగనుంది. తీర్పుపై రాజకీయ నేతల్లో ఉత్కంఠ నెలకొంది. ఎన్నికలు జరుగుతాయా..? జరగవా..? అన్న దానిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో చర్చ సాగుతుంది.

05



02

# ట్రాఫిక్ చక్రబంధంలో మణుగూరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం ఇప్పుడు ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుపోయింది. ఎటు చూసినా వాహనాల రద్దీ, పార్కింగ్ కోసం తలపట్టుకునే పరిస్థితి. నియంత్రణలో లేకుండా తిరిగే ఇసుక లారీలు, సరైన పార్కింగ్ స్థలాల లేమి, ట్రాఫిక్ సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులు.. వెరసి ఇన్ని సమస్యలు పట్టణ వాసులను, వాహనదారులను అల్లకల్లోలానికి గురి చేస్తున్నాయి.

# ఏసిపికి నివాళి



07

మండల కేంద్రానికి చెందిన డైనమిక్ పోలీస్ ఆఫీసర్ ఏసీపి సబ్బతి విష్ణుమూర్తి గుండె పోటుతో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఆయన మృతదేహాన్ని స్వగృహం వెంగన్న పాలెం లో మంగళవారం జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు సందర్శించి పూలమాల లేసి ఘన నివాళులర్పించారు.




03

కాంగ్రెస్-సీపీఐ కూటమికి

## కొత్త ఊపిరి!

- స్థానిక ఎన్నికల ముందే వామపక్షాల సమన్వయం
- మహేష్ గౌడ్ .. కూనంనేని భేటీతో వేడెక్కిన రాజకీయం
- సీట్ల సర్దుబాటుపై కీలక చర్చలు పొత్తు కొనసాగింపు దిశగా అడుగులు



08

## మావోయిస్టు లేఖ సంచలనం

సాయుధ పోరాటంపై కీలక మలుపు

మావోయిస్టు ఉద్యమంలో విప్లవాత్మక మార్పుకు సూచనగా భావించదగ్గ ప్రకటన ఒకటి వెలువడింది.



## ప్రతి గడపలో బిజెపి నినాదం ప్రతిధ్వనించాలి

- ఎన్నిక ఏదైనా విజయమే మన లక్ష్యం
- కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందుంచాలి
- బిజేపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

06

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి యత్నంపై..
## మణుగూరు న్యాయవాదుల ఖండన



**మణుగూరు, మహా :** దేశ ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో న్యాయవాది ఒకరు షూ చూపించి జస్టిస్ గవాయిపై దాడి యత్నం చేసిన ఘటనపై మణుగూరు న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఖండిస్తూ నిరసన తెలిపి విధులకు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. న్యాయమూర్తులను అవమానించే విధంగా ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమూర్తుల గౌరవాన్ని కాపాడే బాధ్యత ప్రతి న్యాయవాదిపైన ఉందని, ఇటువంటి చర్యలను అందరూ తీవ్రంగా ఖండించాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు కందిమల్ల నరసింహారావు, కురుమ విజయ్, అంకం సర్వేశ్వరరావు, కిషన్ రావు, నగేష్ కుమార్, మధు, రాము, సాంబ, మేదరమెట్ల శ్రీనివాసరావు, చిర్ర సరస్వతి, బొంతు సునీత, జాడి చొక్కాయ, అన్వేష్, రమేష్, నాగార్జున రెడ్డి, సంధ్య, రామ్మోహనరావు తదితరులున్నారు.

# ట్రాఫిక్ చక్రబంధంలో మణుగూరు

**నియంత్రణలేని ఇసుక లారీలు.. పార్కింగ్ లేక వాహనదారుల అవస్థలు**

**పట్టించుకోని పోలీస్ శాఖ.. మూడు ప్రధాన సెంటర్లలో గజిబిజి పరిస్థితి**



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం ఇప్పుడు ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుపోయింది. ఎటు చూసినా వాహనాల రద్దీ, పార్కింగ్ కోసం తలపట్టుకునే పరిస్థితి. నియంత్రణలో లేకుండా తిరిగే ఇసుక లారీలు, సరైన పార్కింగ్ స్థలాల లేమి, ట్రాఫిక్ సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులు.. వెరసి ఇన్ని సమస్యలు పట్టణ వాసులను, వాహనదారులను అల్లకల్లోలానికి గురి చేస్తున్నాయి. పట్టణంలోని టిడిపి సెంటర్, పూలకోట్ల సెంటర్, సురక్ష బస్టాండ్ ప్రాంతాలు ఈ సమస్యకు కేంద్రబిందువుగా మారాయి. ఇక్కడ దుకాణాల ముందు సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు పోలీస్ శాఖ ఫోటోలు తీస్తూ చలాన్లు జారీ చేస్తుండగా, మరోవైపు వాహనదారులు ఎక్కడ పార్క్ చేయాలి..? అన్న సమస్యతో తలమునకలవుతున్నారు. రోడ్డుపై కొద్దిగా తప్పుగా పార్క్ చేస్తే చలాన్, సరిగ్గా నిలపడానికి చోటు లేకపోవడంతో భయంతో వాహనాలు నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక పాదచారుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఆటోలు, ద్విచక్ర వాహనాలు, లారీలు ఎవరికి వారు ఇష్టానుసారంగా నడుపుతుండడంతో పాదచారులు నాలుగు వైపులా చూసుకుంటూ నడవాల్సి వస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక మూలలో వాహనాలు ఢీకొట్టడం, చిన్న పెద్ద ప్రమాదాలు చోటుచేసుకోవడం సహజమైపోయింది. ఇసుక లారీలు ప్రధాన రహదారుల మీదే పార్క్ చేస్తున్నారు. రాత్రివేళల్లో అయితే పరిస్థితి మరింత ప్రమాదకరం. పోలీసులు ఎక్కడా కనబడడం లేదు. కనీసం పీక్ అవర్స్‌లోనైనా ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని, లేకపోతే ఇసుక రాంప్‌ల నిర్వాహకులే తమ సొంత సిబ్బందిని నియమించి వాహనాల రాకపోకలు నియంత్రించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రోజురోజుకు మణుగూరు ప్రధాన రహదారిపై జరుగుతున్న ట్రాఫిక్ కంట్రోల్ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం నెలకొంది. పట్టణ అభివృద్ధి వేగంగా జరుగుతున్న మణుగూరులో ట్రాఫిక్ సమస్యలపై అధికారులు సీరియస్‌గా స్పందించకపోతే పరిస్థితి మరింత విషమించవచ్చని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రధాన రహదారి ఇరువైపులా లారీలు నిలిపివేయడాన్ని కట్టడి చేయడమే కాకుండా, ప్రతి సెంటర్‌లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని క్రమం తప్పకుండా విధులు నిర్వహించేలా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై వర్క్‌షాప్

**మణుగూరు, మహా:** లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో జరుగుతున్న మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ అవేర్‌నెస్ వీక్ లో భాగంగా మంగళవారం స్ట్రెస్ ఫ్రీ వర్కింగ్ అనే అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు, జిల్లా ఆంగ్ల వనరుల వ్యక్తి, ప్రఖ్యాత ప్రజాప్రవక్త డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ ప్రధాన వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉరుకుల పరుగుల జీవనశైలిలో ప్రతి ఉద్యోగి, ప్రతి కార్మికుడు మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాడని, అయితే ఆ స్ట్రెస్‌ను సక్రమంగా మేనేజ్ చేసుకోవడం నేర్చుకుంటేనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. వర్క్‌ప్లేస్‌లో ఒత్తిడిని తగ్గించుకోవడం ద్వారా మాత్రమే ఉత్పాదకత పెరుగుతుందని, ఉద్యోగులు, కార్మికులు సమతూకంగా జీవించడం నేర్చుకోవాలని సూచించారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ ఒత్తిడి, సామాజిక బంధాలు అన్నీ సమానంగా బ్యాలెన్స్ చేసుకోవడమే ఆరోగ్య రహస్యమని తెలిపారు. స్నేహపూర్వకమైన చిరునవ్వు, ఆత్మీయ పలకరింపు, ఎదుటివారి పట్ల సానుభూతి చూపడం వంటి చిన్నచిన్న మార్పులు ఆశావాద దృక్పథాన్ని పెంపొందిస్తాయన్నారు. ఎదుటివారు ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేయడం, మనకు సహాయం చేసినప్పుడు కృతజ్ఞత చెప్పడం లాంటివి మనసును ప్రశాంతంగా




ఉంచుతుందని వివరించారు. ఈ సందర్భంగా మణుగూరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద తాపీ మేస్త్రీలు, హోటల్ వర్కర్లు, టీ షాప్ కార్మికులు, దుకాణదారులు తదితరులను కలుసుకొని వారికి మానసిక ప్రశాంతత కోసం పాటించాల్సిన పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి జోన్ చైర్మన్ మొత్తం శెట్టి నాగేశ్వరరావు సమన్వయకర్తగా వ్యవహరించగా, క్లబ్ ట్రెజరర్ ఆడబాల నాగేశ్వరరావు, లయన్స్ సభ్యులు, వివిధ వర్గాల కార్మికులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుంది

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి పిలుపుమేరకు ఈరోజు సారపాక లో ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం సమావేశానికి ముఖ్య అతిథులు పున్నం బిక్షపతి ఏనుగు వెంకటరెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ నరేంద్రమోడీ దేశ ప్రధాని అయిన తరువాత నిరుపేద మధ్యతరగతి వాళ్లకు రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేశారు అని కొనియాడారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలే బిజెపిని గెలిపిస్తుంది ప్రజలు భారతీయ జనతా పార్టీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ వైపే ఉన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలకు అన్ని స్థానాల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుంది గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ నెల రోజులు సమయం ఇచ్చి బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గుగులోత్ బాలు



నాయక్,బిజ్జం శ్రీనివాసరెడ్డి, బీరక సాయిశ్రీను, చుక్కపల్లి బాలాజీ , బి ఎం ఎస్ నాయకులు వై వెంకటేశ్వరరావు, కేసాగని శ్రీనివాస్ గౌడ్, దుప్పటి సురేష్, భూక్య వెంకట్, బాణోత్ వెంకటేష్ , గనిబోయిన శ్రీనివాస్, కారం సాయికిరణ్, కోడెబోయిన రవి పటేల్, బుద్ధ ధర్మరాజు, అంగోత్ సంతోష్ చల్లకోటి సురేష్ తదితరులు పాల్గొన్నారు

FOLLOW: @ANNTELUGU
8-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

**ఖమ్మం, మహా:** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహాకవి వాల్మీకిఆధ్యాత్మికవేత్తగా రామాయణ కావ్యం రచించి ఆదికవిగా వెలుగొందారని, రామాయణం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని జరుపు కోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షీ వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్‌నీ నియంత్రించాలి

## పార్కింగ్ స్థలాలు కేటాయించాలి డిమాండ్ చేస్తూ సీపీఐ ఆందోళన



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం కార్పొరేషన్ లో రోజు రోజుకి విపరీతంగా పెరుగుతున్న ట్రాఫిక్ ను తక్షణమే నియంత్రించాలని ఫుట్ పాత్ల పై ఆక్రమణలను తొలగించాలని పార్కింగ్ స్థలాలను కేటాయించాలని విపరీతంగా ప్రజలపై ట్రాఫిక్ పోలీసులు వేస్తున్న ఛలాన్ల నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు సీపీఐ ఆధ్వర్యంలో శ్రీదేవి ఆసుపత్రి సెంటర్ లో రోడ్డుపై రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ అధికారులు ట్రాఫిక్ పై ప్రత్యేకదృష్టి సాధించి రోడ్ల పై నిలుపుతున్న వాహనాలను తొలిగించాలని తీవ్రంగా పెరిగిన ట్రాఫిక్ పార్కింగ్ స్థలము లేక రోడ్ల పై అడ్డంగా పెడుతూ ఫుటపాత్ లను ఆక్రమిస్తూ ఎటు వైపు వెళ్లాల్సి వచ్చిన తీవ్ర ఇబ్బంది పడాల్సివస్తుందని సలాం అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జ్వాల. నర్సింహరావు, మంద వెంకటేశ్వర్లు, షేక్.చానా, యన్. కుమార్,డి. శేఖర్ నాయక్, కె. సతీష్ రెడ్డి, షేక్. మీర, డి. రవి, డి. నాగ, యం.డి. రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**ఖమ్మం సిటీ, మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ పాతబస్తీ గౌలిపురాకు చెందిన పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.బీఆర్ఎస్ నాయకులు పవన్ రెడ్డి ఆధ్వర్యాన మణికంఠ మహా పాదయాత్ర బృందానికి చెందిన గురుస్వాములు గోవర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ భక్తురాలు భారతమ్మ, పూజారి మల్లికార్జున్ తదితరులు ఎంపీ రవిచంద్రను మంగళవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు.గౌలిపురా అయ్యప్ప స్వామి ఆలయం నుంచి కేరళలోని శబరిమల వరకు తాము జరిపే మహా పాదయాత్రను ఈనెల 11వతేదీన ప్రారంభించవలసిందిగా వారు ఎంపీ రవిచంద్రను కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు నిధులు విడుదల చేయాలి

**కొణిజర్ల, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు నిధులు వెంటనే విడుదల చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు నరేష్ డిమాండ్ డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తముగా ఉన్న బెస్ట్ అవైలేబుల్ స్కూళ్లకు నిధులు ఇవ్వకపోవడం తో ఎస్సీ ఎస్టీ విద్యార్థులను పాఠశాలలకు రావద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు రాతపూర్వకంగా తెలియజేయడంతో ఎస్సీ ఎస్టీ కి చెందిన విద్యార్థులు విద్యార్థులు చదువుకి దూరం అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని. ఇన్ని సంవత్సరాల నుండి చదువుకుంటున్న పిల్లల జీవితాలతో అడ్డుకోవద్దు ఇప్పటికే పిల్లలు వారి తల్లిదండ్రులు రోడ్డున పడిన పరిస్థితి కనపడుతుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా నిధులు విడుదల చెయ్యాలని బిజెపి ఖమ్మం జిల్లా ఉపధ్యక్షులు బండారు నరేష్ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్-సీపీఐ కూటమికి కొత్త ఊపిరి!





## స్థానిక ఎన్నికల ముందే వామపక్షాల సమన్వయం

**మహేష్ గౌడ్ .. కూనంనేని భేటీతో వేడెక్కిన రాజకీయం.**

**సీట్ల సర్దుబాటుపై కీలక చర్చలు పొత్తు కొనసాగింపు దిశగా అడుగులు**

**వామపక్ష బలం కాంగ్రెస్ వ్యూహానికి అడ్డం!**

**ఖమ్మం, మహా:** రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మళ్లీ కదలికలోకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, కాంగ్రెస్–సీపీఐ మధ్య వ్యూహాత్మక చర్చలు మళ్లీ వేడెక్కాయి. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మంగళవారం జరిగిన కీలక భేటీ, రాబోయే గ్రామీణ ఎన్నికల్లో తెలంగాణ రాజకీయ దిశను మార్చగలిగే స్థాయిలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. వామపక్షాల పునరాగమన ప్రయత్నం, కాంగ్రెస్ పార్టీకి గ్రామీణ మద్దతు అవసరం ఇరువర్గాల అవసరాలు ఒకే బాటలో కలుస్తుండటం రాజకీయ విశ్లేషకుల దృష్టిని ఆకర్షిస్తోంది.

### వామపక్షాల సమన్వయానికి వేదిక

మహేష్ కుమార్ గౌడ్‌తో సమావేశమైన సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు, ఈటి.నరసింహ, కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి తదితరులు పొత్తు వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం కేవలం సీట్ల పంచకోత చర్చగా కాకుండా, “వామపక్షాల ఆలోచనా దిశ–కాంగ్రెస్ పాలనా వ్యూహం మధ్య సమతుల్యత” అనే మేధోమథన వేదికగా మారింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై సీట్ల సర్దుబాటుకు సంబంధించి పలు ప్రతిపాదనలు చర్చలోకి వచ్చాయి. గత ఎన్నికల్లో సాధించిన పరస్పర విజయాల ఆధారంగా, ఈసారి మరింత వ్యూహాత్మక కూటమిని ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ నేతలు సూచించినట్లు సమాచారం.

### గత అనుభవం.. భవిష్యత్ వ్యూహానికి దిక్సూచి..

2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయం సాధించారు. ఈ విజయం కేవలం స్థానిక స్థాయిలో కాదు, వామపక్ష–కాంగ్రెస్ అనుబంధానికి బలమైన సాక్ష్యంగా నిలిచింది. ఆ అనుభవం పునాదిగా, 2024 పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇరుపార్టీలు సమన్వయాన్ని కొనసాగించాయి. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల దశలో, ఆ మైత్రి మరోసారి పరీక్షకు సిద్ధమవుతోంది. “రాజకీయంగా కాదు – ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పొత్తు” అన్న సిద్ధాంతంతో సీపీఐ ముందుకు సాగుతుండగా, కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో ఆ మద్దతు ఆధారంగా తాను ప్రజల పాలనకు చేరువ అవ్వాలని కోరుకుంటోంది.

### సీట్ల సర్దుబాటు.. ప్రాముఖ్యతకు సంకేతం...

ఈ సమావేశంలో ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డి వంటి జిల్లాల్లో వామపక్ష ప్రభావం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేకంగా చర్చ సాగినట్లు సమాచారం. సీపీఐ నేతలు తమకు బలం ఉన్న మండలాల్లో పోటీ అవకాశాలు కల్పించాలంటూ, పీసీసీ చీఫ్‌కి స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించారు. కాంగ్రెస్ శ్రేణులకూ వామపక్షాల మద్దతు సీట్ల లెక్కల్లో కంటే ఎక్కువ అర్థం కలిగి ఉంది. గ్రామీణ ఎన్నికల్లో వామపక్ష కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి, మహిళా సంఘాల ప్రభావం కాంగ్రెస్‌కు పునాది మద్దతుగా మారుతుందని పీసీసీ వ్యూహకర్తలు భావిస్తున్నారు.

# సాయిశ్రీజకు కలెక్టర్ అభినందనలు

ఖమ్మం, మహా: ఇటీవల విడుదలైన గ్రూప్%-%1 ఫలితాల్లో బీసీ సంక్షేమ అధికారిగా ఎంపికైన సాయిశ్రీజ మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌ను సందర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు బీసీ సంక్షేమ అధికారిగా కేటాయించబడిన ఆమె, శిక్షణలో భాగంగా ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలమొక్కను అందజేశారు. కలెక్టర్ దురిశెట్టి సాయిశ్రీజను అభినందిస్తూ, భవిష్యత్తులో ప్రజాసేవలో ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు. అధికారిగా బాధ్యతలు నిర్వర్తించేటప్పుడు ప్రజల అవసరాలను ముందుంచి, పారదర్శకంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి పాల్గొన్నారు. కలెక్టరేట్ వాతావరణంలో స్నేహపూర్వకంగా సాగిన ఈ భేటీలో సాయిశ్రీజ తన భావితర లక్ష్యాలను పంచుకున్నారు. ప్రజల సంక్షేమం, ముఖ్యంగా బీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం తన ప్రధాన ధ్యేయమని తెలిపారు.



# ఓట్ల చోరీపై సంతకాల సేకరణ ముమ్మరం చేయండి

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.. కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం**

ఖమ్మం, మహా: ఓట్ల దొంగలు గద్దె దిగండి అనే ఉద్యమం పిలుపు లో భాగంగా ఓట్ల చోరీపై సంతకాల సేకరణకు కాంగ్రెస్ నాయకులు నడుం బిగించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ఓట్ల చోరీపై సంతకాల సేకరణ చేపట్టాలని కోరారు. బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కుపై ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో అక్రమాలకు కుట్ర పన్నడమే బిజెపి చేసే అతిపెద్ద పని అని ఆరోపించారు. ఎన్నికలను ప్రభావితం చేయడానికి బీహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ చేపట్టారని అన్నారు. ఏడాది కిందట చేపట్టాల్సిన ఈ సవరణ ప్రక్రియ ను ప్రతిపక్షాల ఓట్లను తొలగించాలని ఉద్దేశపూర్వకంగా ఇప్పుడు చేపట్టారని విమర్శించారు ఎన్నికల కమిషన్ తనకున్న రాజ్యాంగ ప్రతిపత్తిని దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి అక్రమాలను ఎండగట్టి ప్రజాభిప్రాయ సేకరణకు సంతకాలు తీసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, బొజ్జెడ్ల సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలలో సిపిఎంను గెలిపించండి

సత్తుపల్లి, మహా: మండల పరిధిలోని తాళ్లమడ గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తల ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలలో ప్రజా ప్రతినిధులుగా గెలిపించాలని కోరారు.రైతుల పట్ల ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ స్థానికంగా సింగరేణి, బుగ్గపాడు ఫుడ్ పార్క్,గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయిన రైతుల పక్షాన నిలబడి తగిన నష్టపరిహారం ఇప్పించడంలో సిపిఎం పార్టీ ఎనలేని కృషి చేసిందని శ్రీనివాస్ తెలిపారు.స్థానిక ఎన్నికలలో సిపిఎం పార్టీకి పట్టం కడితే ప్రజా సమస్యలు తీర్చడానికి నిరంతరం ప్రజల పక్షాన నిలబడతామని తమ ఓటుతో పార్టీకి సహకరించాలని శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు అయినంపూడి సదానందరావు,కాపూరి వెంకటేశ్వరరావు,సాదు పున్నయ్య, కొలికి పోగు జగపతిరావు,కోర్స వెంకమ్మ, మంచాల కన్నయ్య,బొప్పెన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు దూరంగా ఉండండి

- ఎన్నికల కోడ్ లో ఉన్నాం... అప్రమతంగా ఉండాలి
- నామినేషన్ల పత్రాల పై ఎవరూ కూడ భాగస్వామ్యులు కావద్దు
- ఇంటర్ జిల్లా విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు

నేలకొండపల్లి, మహా : ఎన్నికల సమయంలో ప్రతీ అధికారి కూడ రాజకీయాలకు దూరంగా ఉండాలని ఇంటర్ విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం వివిధ శాఖల అధికారులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున్న ఏ అధికారి కూడ ఏ రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడవద్దని సూచించారు. గ్రామాలలో జరిగే రాజకీయ నాయకులు ఉన్న చోట కు వెళ్లి రాజకీయాలు మాట్లాడటం వలన కోడ్ ఉల్లంఘన తో పాటు, తదుపరి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల విధుల పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. నామినేషన్ సమయంలో ఎవరి పత్రాల మీద కూడ మీరు వ్రాసే సహాసం చేయవద్దని సూచించారు. ఎక్కడా కూడ భాగస్వామ్యులు కావద్దని సూచించారు. ఎన్నికల ఖర్చు పొదుపుగా వాడాలని సూచించారు. ఎన్నికల ను సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, ఏఓ.యం.రాధ, రిసోర్స్ పర్సన్ పెద్ది జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో ఏటిసి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పాటిల్

మణుగూరు, మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన ఆధునిక శిక్షణా కేంద్రం (ఏటీసీ)ని ఆకస్మికంగా సందర్శించారు. ఏటీసీలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతి గురించి అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ కలెక్టర్ పాటిల్ మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు పొందాలంటే నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇక్కడ నేర్చుకునే ప్రతీ అంశం జీవితంలో ఉపయోగపడేలా సాధన చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జి రవి, సూపరింటెండెంట్ టి ఎన్ జ్యోతిరాణి, ఏటీఓలు శ్రీనివాసరావు, జి వి కృష్ణారావు, నర్సయ్య, వేణుగోపాల్, ఏటీసీ సిబ్బంది పూర్ణచంద్రరావు, సునాథ్, అశోక్, శ్రావణి, చందు పాల్గొన్నారు.



## మధిర రూరల్ విద్యుత్ శాఖ ప్రకటన

మధిర మహా: రేపు మధిర మండలం మాటూరు పేట ఫీడర్ పరిధిలో విద్యుత్తు లైన్స్ మరమ్మతులు నిర్వహిస్తున్నందువల్ల మాటూరు మాటూరుపేట, నాగవరపాడు, సైదల్లిపురం, సిద్ధినేనిగూడెం అంబర్పేట గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపివేయబడునని, అదేవిధంగా సిరిపురం సబ్ స్టేషన్ సిరిపురం ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్స్ మరమ్మత్తులు నిర్వహిస్తున్నందువల్ల సిరిపురం గ్రామానికి విద్యుత్ సరఫరా ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిలిపివేయబడునని మధిర గ్రామీణ విద్యుత్ శాఖ ఏఈ ఎస్. మైథిలి తెలియజేస్తున్నారు.

FOLLOW: @ANNTELUGU
8-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ఘనంగా వాల్మీకి జయంతి



**టేకులపల్లి - మహా:** బోడు గ్రామం లో వాల్మీకి జయంతి సందర్భంగా బోయ కులస్తులు పూజలు చేసి వాల్మీకి మహర్షి యొక్క జీవిత చరిత్ర గుర్తు చేసుకున్నారు పూజ అన్నంతరం మహా అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మీనుగు సురేష్, మురికి సత్యనారాయణ, క్యాగార్ల శ్రీనువాసు, హనుమంత్ , మీనుగు జనార్దన్, మురికి వెంకటయ్య,జిల్లా నాయకులు మురికి వెంక్కన, మురికి శ్రీనివాస్ మీనుగు మహేష్, మీనుగు సాయి, నల్లబోతుల సతీష్ మీనుగు సూర్యతేజ, మహిళలు గుజ్జుల వీర లక్ష్మి, మీనుగు నిర్మల, మురిక శ్రీలక్ష్మి, నల్లబోతల మల్లికా, మురికి అరుణ, బోగి భాగ్యలక్ష్మి, నల్లబోతుల తిరుపతమ్మ, ధనలక్ష్మి, క్యాగర్ల పద్మ, మీనుగు లక్ష్మి, మీనుగు పద్మ, అడప సాంబలక్ష్మి, ప్రశాంతి, వెంకటనర్స, చింతల అనసూర్య, మురికి లిఖిత, గొలుసు సుధీర్,గుజ్జుల అనంతలక్ష్మి, బింగ్గి రాంబాబు, కానిగంటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండలో వాల్మీకి జయంతి వేడుకలు



**ముదిగొండ, మహా:** మండల కేంద్రమైన ముదిగొండ తాహశీల్దార్ కార్యాలయం లో వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం నిర్వహిం చారు. ఈసందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తాహశీల్దార్ కె సునీతఎలిజిబెత్ మాట్లాడుతూ వాల్మీకి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయబ్ తాహాశీల్దార్ కె లక్ష్మి,ఆర్ఐ ఎస్కే జానిమియా, జిపిఓలు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, సమయపాలనే విజయసోపానాలు



**ఖమ్మం సిటీ, మహా:** క్రమశిక్షణ, సమయపాలన విజయసోపానాలని, పాటించిన ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలు సాధిస్తారని ఖమ్మం పోలీస్ అదనపు డిప్యూటీ కమిషనర్ బిరామానుజం అన్నారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవైవేల రూపాయల చెక్కు మంగళవారం సాయంత్రం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థి పండిట్ జయంత్ బాబు కు అందించారు.ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య సేవలను కొనియాడారు.

# జరిగేనా...?
# ఆగేనా...?

**భద్రాద్రి బ్యూరో, మహా:** గ్రామాలలో పరిపాలన కొనసాగేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైంది. అధికారులు కూడా ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అంతేకాకుండా రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తయింది. అయితే బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ సరిగ్గా లేదని కొందరు రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయంలో సుప్రీం కోర్టు బీసీ రిజర్వేషన్ల పిటిషన్ ను తిరస్కరించింది. హైకోర్టులో చూసుకోవాలని తేల్చి చెప్పింది. బుధవారం హైకోర్టులో రిజర్వేషన్ల ప్రక్రియపై విచారణ జరగనుంది. తీర్పుపై రాజకీయ నేతల్లో ఉత్కంఠ నెలకొంది. ఎన్నికలు జరుగుతాయా..? జరగవా..? అన్నదానిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో చర్చ సాగుతుంది. భద్రాద్రి జిల్లాలో 22 జెడ్పీటీసీలు, 233 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు స్థానిక అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. పూర్తి ఏజెన్సీ జిల్లా అయినందున అత్యధిక స్థానాలు




ఎస్టీలకు కేటాయించారు. అయితే జిల్లా పరిషత్ చైర్మన్ పీఠాన్ని మాత్రం జనరల్ అభ్యర్థులకు రిజర్వ్ అయింది. జిల్లా ఆవిర్భావం తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో మాత్రం ఈ స్థానం ఎస్టీలకు రిజర్వ్ అయిన విషయం తెలిసిందే. అన్ని గ్రామాల్లో ఓటర్ల తుది జాబితాలను అందుబాటులో ఉంచారు. మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు, ఇతర ఏర్పాట్లపై అధికారులు నెలరోజులుగా కసరత్తు చేస్తుండగా ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. ఎన్నికల నిర్వహణకు సిబ్బందిని, బ్యాలెట్ బాక్సు లను, పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. జిల్లాలో 22 మండలాలు ఉండగా తొలి విడతలో 12, రెండో విడతలో 10 మండలాల్లో పోలింగ్ జరగనుంది. పోటీ చేసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు. పోటీ చేసే కొందరికి రిజర్వేషన్లు కలిసి రానప్పటికీ అవకాశం ఉన్నచోట పోటీ చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుని ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈనెల 8వ తేదీన స్థానిక ఎన్నికలపై హైకోర్టు తీర్పు వెలవడనున్న నేపథ్యంలో తీర్పును బట్టి అడుగులు వేయాలని రాజకీయ పార్టీలు వేచి చూసే ధోరణిలో ఉన్నట్లుగా జోరుగా చర్చ కొనసాగుతోంది.

# ప్రశాంతంగా ఎన్నికలు జరగాలి

**భద్రాద్రి బ్యూరో, మహా:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం ఆయన కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఎస్పీకి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి ఆవాంచనీయ



సంఘట నలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టా లని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. భాధితులకు అం డగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి అక్కడ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్, సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యను చంపి భర్త ఆత్మహత్య




**జూలూరుపాడు, మహా:** భార్యను కోట కత్తితో అతికిరాతకంగా చంపి అనంతరం పురుగు మందు తాగి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి పాపకొల్లు గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం పాపకొల్లు ముత్యాలమ్మ కాలనీకి చెందిన ధారావత్ సునీత (34) గోపి (36) లు గత కొంతకాలంగా కుటుంబ కలహాలతో గొడవ పడుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో పథకం ప్రకారం సోమవారం గోపి తన భార్య సునీతను మోటార్ సైకిల్ పై పత్తి చేనుకు తీసుకెళ్లి వెంట తెచ్చుకున్న కోట కత్తితో అతికిరాతకంగా తలపై నరికి చంపాడు. కాగా చేను కెళ్ళిన తల్లిదండ్రులు చీకటి పడిన రాలేదంటూ వారి కుమార్తెలు అదే గ్రామంలోని వారి తాతయ్యకు చెప్పగా వారి కుటుంబ సభ్యులు చేనుకు వెళ్లి చూడగా సునీత రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉండడాన్ని గమనించి బోరుణ విలపించారు. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై రవి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించారు. మృతదేహాన్ని స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో పరారీలో ఉన్నాడనుకున్న గోపి సోమవారం పురుగులు మందు తాగి అదే పత్తి చేను పరిసర ప్రాంతంలో ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానిక పోలీసులు గోపి మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు. మృతులకు ఇంటర్, తొమ్మిదవ తరగతి చదివే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ప్రతి గడపలో బిజెపి నినాదం ప్రతిధ్వనించాలి

## ఎన్నిక ఏదైనా విజయమే మన లక్ష్యం

- కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందుంచాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, మహా:** "భారతీయ జనతా పార్టీ నినాదం ప్రతి గడపలో ప్రతిధ్వనించాలి... ప్రజల మనసుల్లో విశ్వాసాన్ని నింపాలి" అని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో నూతనంగా నియమి తమైన జిల్లా కార్యవర్గ సభ్యులతో జరిగిన సమీక్షా సమావేశం లో ఆయన ప్రసంగిస్తూ పార్టీ పటిష్టత, ప్రజల మద్దతు, క్రమశిక్షణపై విస్తృతంగా చర్చించారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, బిజెపి ఇక కోటల్లో లేదా కార్యాలయాల్లో కాదు, గడపగడపలో ఉండాలని చెప్పారు. "బిజెపి ఎక్కడుంది అని ప్రశ్నించే వారికి ఇప్పుడు సమాధానం ఒక్కటే – ప్రతి గడపలో బిజెపి ఉంది. ప్రతి ఇంటిలో మోడీ ఆలోచనలే మారుమ్రోగాలి" అని ఆయన ఉత్సాహంగా వ్యాఖ్యానించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. రోజుకు కనీసం 14 గంటలు పార్టీ కోసం కేటాయించాలి, గ్రామస్థాయి నుండి పట్టణాల వరకు ప్రతి ఓటరుతో సంబంధం పెంచుకోవాలి అని



చెప్పారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను బలంగా ప్రస్తావించారు. "ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. హామీలు ఇచ్చి ఆచరణలో విఫలమైంది. కానీ బిజెపి ఇచ్చిన మాట వృథా కాదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతోంది. ప్రజలకు ఈ సత్యం తెలియజేయడం ప్రతి బిజెపి కార్యకర్త బాధ్యత" అని ఆయన అన్నారు. "ఎన్నిక ఏదైనా – అది గ్రామపంచాయతి అయినా, మున్సిపల్ ఎన్నిక అయినా లేదా పార్లమెంట్ అయినా – విజయం మాత్రం మనదే కావాలి. ఓటు శాతం కంటే విశ్వాస శాతం పెరగాలి. ప్రజల మనసుల్లో బిజెపి విశ్వాసాన్ని నింపాలి. క్రమశిక్షణ, కృషి, కృతనిశ్చయం –ఇవే మన పార్టీ బలం. మనం పాదాలమీద నిలబడి పనిచేస్తే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించ గలుగుతాం" అని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కమిటీ నాయకులు తమ పరిధిలోని శక్తికేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలించి వాటిని బలోపేతం చేయాలని సూచించారు. "ప్రజలకు ఉన్న సమస్యలను క్రమం తప్పకుండా గుర్తించండి, వాటి పరిష్కారం కోసం అధికారులతో చర్చించండి. సమస్య పరిష్కారమే మన పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకం పెంచే మార్గం" అని చెప్పారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నాయుడు రాఘవ రావు, నలగట్ల ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తిపై దాడి సహించరానిది



**కొత్తగూడెం టౌన్, మహా:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి జరపడం అత్యంత అమానుషం ఆటవికం అనాగరికమని జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లు అన్నారు. న్యాయమూర్తిపై దాడికి నిరసనగా స్థానిక అంబేద్కర్ సెంటర్( పోస్ట్ ఆఫీస్) వద్దగల భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జస్టిస్ గవాయిపై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులుగొల్లపల్లి దయానందరావు, ప్రముఖ అంబేద్కర్ వాది భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు అపరబాలు అల్లి శంకర్, గాంధీ పదం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చింతలచెరువు గిరీశం, ఏజెన్సీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, ఉపాధ్యాయ ఉద్యమాల పోరాట నాయకులు డి సుధాకర్, బహుజన నాయకులు పురుషోత్తమరావు, అప్పారావు రెడ్డి, సీతారాం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా కొమరం బీమ్ వర్ధంతి



**కారేపల్లి, మహా:** ఆదివాసీలపై నిర్భంధాలు, వివక్షతపై మరో పోరాటానికి సమాయత్తం కావాలని తుడుందెబ్బ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కొమరం భీమ్ 85వ వర్ధంతిని కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. కారేపల్లి కొమరం భీమ్ సెంటర్‌లోని విగ్రహానికి, తుడుందెబ్బ కార్యాలయంలో కొమరం భీమ్ చిత్రపటానికి ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్, కార్యదర్శి ఈసాల రాంబాబు, మాజీ సర్పంచ్‌లు కుర్సం సత్యనారాయణ, సాగబోయిన వెంకటమ్మ, తుడుందెబ్బ మండల నాయకులు యదళ్లపల్లి శీను, తాటి రామారావు, దారం సహదేవులు, ఈసాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పత్తిలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి



**కారేపల్లి, మహా:** ఆకాల వర్షాలతో పత్తి మొక్కలు ఎర్రబారటం, కాయ కుళ్ళు వంటివి కనిపిస్తున్నాయని వాటి నివారణ సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య అన్నారు. కారేపల్లి మండలం మాణిక్యారం ప్రాంతంలో మంగళవారం పత్తి చేలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు సూచనలు చేశారు. చేనులో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. మొక్కకు పోషకాలు అందించటం ద్వారా నష్ట నివారణ చర్యలు చేపట్టవచ్చున్నారు. యూరియా కొరత లేదని, కొరత పేరుతో అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక నత్రజని వినియోగంతో పంటలకు చీడపీడలు అధికంగా సోకటంతో పాటు మానవుల ఆరోగ్య పరంగానే కూడా ఎంతో అనార్థమన్నారు. అనంతరం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రైతుల ఆధార్ కార్డులను పీవోఎస్ మిషన్ల లో నమోదు చేయటం ద్వారానే ఎరువుల అమ్మకం చేపట్టాలని డీలర్లకు సూచించారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని జయం కార్యాలయం సమావేశ మందిరంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏరియా జిఎం దుర్గం రాంచందర్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి జీవిత పయనం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వాల్మీకి మహర్షి రాసిన 24 వేల శ్లోకాలు ఆరు ఖండాలు కేవలం సాహిత్యమే కాదని సంస్కృతికి మూల స్తంభాలనే వాటిని చదవడం అంటే మన మనసును మనమే శుద్ధి చేసుకోవడం లాంటిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏరియా అధికారులు రామారావు, సిహెచ్ రాంబాబు, అనురాధ, సలగల రమేష్, తిరుపతి, వేణుమాధవ్, సింగ్ శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, యూనియన్ నాయకులు అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పూజారి ఈశ్వర శాస్త్రి గుండెపోటుతో మృతి



**కారేపల్లి, మహా:** కారేపల్లి గ్రామానికి చెందిన ఆలయ పూజారి గోదావరి ఈశ్వర శాస్త్రి(60) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. అర్చక సంఘం సభ్యులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు మండలంలోని పరిసర ప్రాంతాల్లో గత 20 సంవత్సరాలకు పైగా అర్చక వృత్తి కొనసాగిస్తున్నాడు. కొంతకాలం దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేశారు. అర్చక సంఘం తరపున బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అర్చక సంఘం అధ్యక్షుడు కైలాస శర్మ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. సంఘం తరపున తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కైలాస్ శర్మ సురేష్ శర్మ గణపతి పట్ల వెంకటేశ్వర శర్మ మధుసూదన శర్మ లక్ష్మీనారాయణ రామకృష్ణ అచ్యుత రామారావు ఊటుకూరి ప్రసాద్ ఊట్కూరు ప్రసాద్ పాల్గొన్నారు.

# ఏసిపికి నివాళి

**జూలూరుపాడు, మహా:** మండల కేంద్రానికి చెందిన డైనమిక్ పోలీస్ ఆఫీసర్ ఏసీపి సబ్బతి విష్ణుమూర్తి గుండెపోటుతో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఆయన మృతదేహాన్ని స్వగృహం వెంగన్న పాలెం లో మంగళవారం జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు సందర్శించి పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. అనంతరం పోలీస్ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించా రు. ఏసిపి విష్ణుమూర్తి అంతిమయాత్రలో ఆయన పెద్ద కుమార్తె పుట్టెడు దుఃఖంతో తండ్రి పాడే మోస్తూ, విలపించిన తీరు యాత్రలో పాల్గొన్న అందరి హృదయాలను కదిలించి, కంట తడిపెట్టించింది. విష్ణుమూర్తికి నివాళులర్పించిన ప్రముఖులలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఇంటిలిజెన్స్ ఏఎస్పి రామోజీ రమేష్, ఇంటిలిజెన్స్ డి.ఎస్.పి వెంకన్న బాబు, రిటైర్డ్ జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు, వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, స్థానిక సీఐ శ్రీలక్ష్మి, ఎస్సై బి రవి, ఇంటిలిజెన్స్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై హరి సింగ్, తాసిల్దార్ శ్రీనివాస్, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో రవీందర్, పలువురు రిటైర్డ్ పోలీస్ ఉన్నతాధికారులు, స్థానిక రాజకీయ నాయకులు తదితరులు ఉన్నారు.











## కొమరం భీం వర్ధంతి

**కొత్తగూడెం టౌన్, మహా:** కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంగళవారం కొమరం భీం 85వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొమరం భీం చిత్ర పటానికి ఆదివాసి నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతరం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ కోసం నిజాం నిరంకుశ పాలనపై వీరోచిత పోరాటం చేసి ఆదివాసీ గూడెలను ఏకం చేసిన కొమరం భీం అని ఆయన ఆశయం కోసం ఆదివాసులు అందరూ ఉద్యమించాలని తెలిపారు. ఆయన పోరాటం వలనే ఆదివాసీలకు హక్కులు చట్టాలను వచ్చాయని గుర్తు చేశారు. భీమ్ వర్ధంతి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లా మండల కేంద్రాలలో అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు దారబోయిన రమేష్, ఈసల సురేష్, మోహన్ రావు, వట్టం కార్తీక్, పాయం లక్ష్మినర్సు, కురుసం లక్ష్మి నర్సు, కోరెం కృష్ణ, కురుస కుమార తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచిన ఉపాధ్యాయులు



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని విప్పలసింగారం గ్రామానికి చెందిన ఆరో తరగతి విద్యార్థి పాల్వంచ హితేంద్ర కుటుంబానికి బండారుగూడెం ప్రాథమికోన్న పాఠశాల ఉపాధ్యాయులు అండగా నిలిచి మానవతా విలువలను చాటుకున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో విద్యార్థి హితేంద్ర తండ్రి పాల్వంచ మహేష్ దుర్మరణం చెందడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన ఉపాధ్యాయులు మంగళవారం విద్యార్థి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బానోత్ సావిత్రి, ఉపాధ్యాయులు జి సరస్వతి, మాలోత్ రామారావు, ఎం శారద, బి పద్మ, జి శారద, గ్రామస్తులు పాల్వంచ రాములు తదితరులు కూడా పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన సింగరేణి విద్యార్థులు

**మణుగూరు, మహా:** నేషనల్ క్రెడిట్ కార్ప్స్ తిరుపతి కేంద్రంగా నిర్వహించిన ఆల్ ఇండియా ట్రెక్కింగ్ శిబిరంలో మణుగూరు ఏరియా సింగరేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. సెప్టెంబర్ 25వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు జరిగిన ఈ శిబిరంలో సింగరేణి పాఠశాలకు చెందిన ఎనిమిది మంది ఎన్సిసి క్యాడెట్లు జాతీయస్థాయి ట్రెక్కింగ్ శిబిరానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరంలో ఎంపికైన ఎనిమిది మంది విద్యార్థులకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు, బ్యాడ్జీలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ శిబిరం ద్వారా ఎన్సిసి క్యాడర్లలో క్రమశిక్షణ, ధైర్యం, దేశభక్తి పెంపొందుతాయని, ఇది విద్యార్థులకు ప్రేరణాత్మక అనుభవంగా మిగులుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఓ రాజసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
8-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం



**ఖమ్మం, మహా:** ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సందర్శనలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసరాల్లోని శానిటేషన్, వాహన పార్కింగ్, పచ్చదనం పనుల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని ఆయన గమనించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కమిషనర్ అభిషేక అగస్త్య మంగళవారం హాస్పిటల్ ప్రాంగణంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించారు. సిబ్బంది షిఫ్ట్‌లలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, క్రమబద్ధత లేకపోవడం, శుభ్రతా పనులు అనుచితంగా నిర్వహించడం వంటి అంశాలు ఆయన దృష్టికి వచ్చాయి. వీటిని ఆయన తీవ్రంగా విమర్శించి, సమస్య పరిష్కారం కోసం తక్షణ చర్యల ఆదేశాలు జారీ చేశారు. వాహనాల పార్కింగ్ వ్యవస్థపై కమిషనర్ లోపాలను గుర్తించారు. బైక్, ఆటో, కార్ల కోసం కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో ఇతరుల వాహన నిరుపదల చేయడం, సరైన నియంత్రణలో లోపం ఉన్నట్లు గమనించారు. ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయవద్దు, రహదారులు సక్రమంగా ఉపయోగించబడాలి అని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. హాస్పిటల్ పరిసరాల పచ్చదనం విషయంలో కూడా కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు, వన్యచెట్లు, పచ్చికలు నాటక ఆహ్లాదకర, సౌందర్యవంతమైన వాతావరణంను సృష్టించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ హాస్పిటల్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి, శానిటేషన్, పార్కింగ్, పచ్చదనం పనులలో ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. సమస్యల పరిష్కారం, భవిష్యత్ ప్రణాళికలను కలెక్టర్ కి సమగ్ర నివేదికగా అందించవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్శన ద్వారా మున్సిపల్ కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్: టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం, మహా:** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని లేకుంటే చర్యలు తప్పవని టౌన్ ఏసీపీ రమణమూర్తి రౌడీషీటర్లను హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు, చెడు ప్రవర్తన కల్గిన వారిని ఖానాపురం హవెలి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా.. వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను ప్రభవితం చేస్తుందని గ్రహించాలని అన్నారు.నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు.

# ఖమ్మం అభివృద్ధి నా బాధ్యత

## పేదలకు ఇళ్లు, నగరానికి సమగ్ర సదుపాయాలు

### డ్రైనేజీ, విద్యా అవకాశాలపై ప్రత్యేక దృష్టి... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగర అభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక సదుపాయాల పునరుద్ధరణ నా ప్రత్యక్ష బాధ్యత అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఖమ్మం నగరంలోని 46వ డివిజన్‌లో సీసీ రోడ్డు సైడ్ డ్రైన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న నగర జనాభాకు తగ్గట్టుగా మౌలిక సదుపాయాలను అందించడం అత్యంత అవసరం అని తెలిపారు. "ఖమ్మం నగరం కక్ష్యాలు, కార్పణ్యాలు, కులమతాలకు అతీతంగా ప్రశాంతంగా అభివృద్ధి చెందాలి. ప్రజలు కలసి మెలసి అన్నదమ్ముల్లా జీవించాలి" అని ఆయన సూచించారు. నగరంలోని ప్రతి ఒక్కరి బాధ్యత మౌలిక సదుపాయాల పునర్నిర్మాణంలో కీలకమని మంత్రి గుర్తు చేశారు. నగరంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడడం, రాజకీయ వేదింపులు, అక్రమ కేసులు లేకుండా ప్రజలకు న్యాయం జరగడం అత్యంత ముఖ్యం అని ఆయన స్పష్టం చేశారు. పోలీసులపై రాజకీయ ప్రభావం లేకుండా సమస్యలు పరిష్కరించబడాలి అని కూడా తెలిపారు. రోడ్ల విస్తరణలో ప్రజల సహకారం తప్పనిసరి అని చెప్పారు. రహదారులు విస్తరించడానికి అందరే సహకరించాలి, అలా కాకపోతే ట్రాఫిక్ సమస్యలు కొనసాగుతాయని ఆయన గుర్తు చేశారు. బైపాస్ రోడ్డు నిర్మాణ సమయంలో నన్ను విమర్శించినప్పటికీ, ఇప్పుడు అదే రోడ్డు ఖమ్మం నగరానికి కీలకంగా మారిందని మంత్రి చెప్పారు. పేదల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టిన మంత్రి, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం ద్వారా పేదల సొంతింటి కల సాకారం చేస్తామని హామీ ఇచ్చారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యా అవకాశాలు వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అందించడం మంత్రివర్గం లక్ష్యమని కూడా తెలిపారు. సీఎం రేవంత్ పాలనలో ఖమ్మం నగరం మహర్దశను సొంతం చేసుకుంటుందని, పేదలకు ఇళ్లు, యువతకు ఉన్నత విద్యా అవకాశాలు, నగరానికి సమగ్ర సౌకర్యాలు అందించడమే ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# ఏటిసి పనులు వేగవంతం చేయాలి



**భద్రాద్రి బ్యూరో, మహా:** ఏటీసీ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. రుద్రంపూర్ మణుగూరు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల(ఏటీసీ)లో జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మంగళవారం పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులను వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతి, ల్యాబ్ ఏర్పాట్లు, పరికరాల సరఫరా, విద్యార్థుల శిక్షణ కోసం ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాల స్థితిని విపులంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏటీసీ కేంద్రాలు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని, యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా సాంకేతిక శిక్షణ పొందిన యువత తక్షణ ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని స్థానిక పరిశ్రమల అభివృద్ధికి కూడా దోహదపడతాయని స్పష్టంచేశారు. రుద్రంపూర్ ఏటీసీ కేంద్రంలో నిర్మాణ పనులు ల్యాబ్ పరికరాల ఏర్పాటు విద్యార్థుల శిక్షణ సదుపాయాల ఏర్పాట్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు కేంద్రంలో సాంకేతిక ల్యాబ్ ఏర్పాటు, కంప్యూటర్ సిమ్యులేషన్ పరికరాల సరఫరా, శిక్షణ కోసం ప్రణాళికలను అధికారులు వివరించారు.కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను పనులు వేగవంతం చేయాలని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రామవరం ఐటిఐ ప్రిన్సిపల్ రమేష్, మణుగూరు ఐటిఐ ప్రిన్సిపల్ ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు లేఖ సంచలనం

## సాయుధ పోరాటంపై కీలక మలుపు

**ఖమ్మం, మహా:** మావోయిస్టు ఉద్యమంలో విప్లవాత్మక మార్పుకు సూచనగా భావించదగ్గ ప్రకటన ఒకటి వెలువడింది. మావోయిస్టు పోలిట్ బ్యూరో సభ్యుడు సోను సాయుధ పోరాటాన్ని త్యజించాలనే నిర్ణయాన్ని తీసుకోవడం పట్ల మాడ్ డివిజన్ కమిటీ కార్యదర్శి రాణిత పేరుతో ఒక లేఖ విడుదలైంది. ఈ లేఖలో ఆ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఉద్యమ దిశ, లక్ష్యాలు, నాయకత్వం పట్ల విభిన్న అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాణిత పేరుతో విడుదలైన ఆ లేఖలో, మావోయిస్టు సెంట్రల్ కమిటీ తగిన దిశానిర్దేశం ఇవ్వడంలో, సమయానుకూల నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమైందని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో నాయకత్వం చూపిన నిర్లక్ష్యం, మారుతున్న రాజకీయ–సామాజిక పరిసరాలకు తగిన విధంగా వ్యూహాలు రూపొందించలేకపోవడం వల్లనే ఉద్యమం దిశాహీనమైందని పేర్కొన్నారు. ఇక, ఆయుధ పోరాటం కంటే ప్రజా సమస్యలను ప్రజాస్వామ్య మార్గంలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ లోపు ఆయుధాలను సమర్పిస్తామని, అప్పటి వరకు భద్రతా బలగాలు కూంబింగ్ ఆపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆ లేఖలో రాణిత కోరారు. "నిజమైన విప్లవం అనేది ప్రజల మద్దతుతోనే సాధ్యమవుతుందిబీ నిరంతర హింసతో కాదు" అని లేఖలో పేర్కొనడం గమనార్హం. ఈ లేఖతో మావోయిస్టు ఉద్యమంలో అంతర్గత చర్చలు, విభేదాలు, వ్యూహాత్మక మార్పులపై మళ్లీ దృష్టి కేంద్రీకృతమవుతున్నాయి. సోను నిర్ణయం తర్వాత ఈ లేఖ వెలువడటం ఉద్యమ భవిష్యత్తుపై కొత్త చర్చలకు దారి తీస్తోంది. భద్రతా సంస్థలు ఈ పరిణామాన్ని సానుకూలంగా స్వీకరించగా, నిపుణులు మాత్రం "ఇది ఉద్యమ దిశలో సంభవిస్తున్న అంతర్గత అసంతృప్తికి ప్రతిబింబం"గా విశ్లేషిస్తున్నారు.రాణిత లేఖలోని మరో అంశం ప్రాధాన్యం సంతరించుకుంది ు "ఆదర్శాలకంటే ఆయుధాల ప్రాముఖ్యత ఎక్కువైపోయినప్పుడు, విప్లవం తన అర్థం కోల్పోతుంది" అనే వాక్యం. ఈ వ్యాఖ్య మావోయిస్టు లోపలి మేధావి వర్గంలో చోటుచేసుకుంటున్న ఆలోచనాత్మక మార్పుని సూచిస్తోంది. మొత్తం మీద, మావోయిస్టు ఉద్యమంలో ఇది ఒక కీలక మలుపుగా భావించవచ్చు.